భూపాలపల్లి రూరల్ : అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్/ కృష్ణకాలనీ, జనవరి 16 : నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో అభివృద్ధి పనుల ప్రగతిపై పంచాయతీరాజ్ ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈ లతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. పలు అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులను ఎందుకు ప్రారంభించలేదని, అందుకు గల కారణాలు తెలుసుకొని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు గుత్తేదారులతో పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి నెల రోజుల్లో పూర్తి చేయించాలన్నారు. కొన్ని గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల ఇంకా జీపీ బిల్డింగ్ నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని, ఆ పనులను కూడా త్వరలోనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

భూముల అనుమతులు మంజూరు చేయాలి

రహదారుల విస్తరణకు అవసరమైన అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అధికారులతో భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై కలెక్టర్ రాహుల్శర్మ తో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారులు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయింపు చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ నవీన్రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈఈ మనోహర్, పంచాయతీరాజ్ ఈఈ వేంకటేశ్వర్రావు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : అబ్బాపురం పాఠశాల వద్ద పూర్వ విద్యార్థులు

అ'పూర్వ'సమ్మేళనం..

గణపురం/ ములుగు రూరల్, జనవరి 16: గణపురం మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 19 ఏండ్ల తర్వాత ఒక్క చోట చేరి చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకొని భవిష్యత్లో ఒకరికి ఒకరు అండదండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనంతరం నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పసునూటి రవి, ఉపాధ్యాయులు పోతర్ల సతీశ్, బండ్ల రాజు, రహమద్ పాషా, బొమ్మ కోమల, సంజీవ్, పూర్వ విద్యార్థులు బొల్లం భిక్షపతి, తోట కిరణ్, దాసరి కిరణ్, చింతిరెడ్డి రామకృష్ణారెడ్డి, పల్లె నాగరాజు, పిరాల అశోక్, ఈరగోని తిరుపతి, పిరాల సతీశ్, అన్న సతీశ్, సోమ మమత, పోశాల మౌనిక, ఓరుగంటి మౌనిక, వైనాల నాగరాణి, జినుక రోజ పాల్గొన్నారు. అలాగే ములుగు మండలం అబ్బాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2007-2008కి చెందిన బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించి పాఠశాల స్థాయిలోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అన్న తిరుపతి, రమాకాంత్, సుధాకర్, రాజు, లక్ష్మణ్, కుమారస్వామి, శ్రావణ్, స్వప్న, రాణి, సురేందర్, వినోద్, లక్ష్మణ్, సురేశ్, శ్రీనివాస్, భవాని, మమత, లావణ్య, నవీన్, వెంకటేశ్, నాగమణి, ప్రమీల, తిరుపతి రెడ్డి, రమాదేవి, అనిత, నరేశ్ పాల్గొన్నారు.

రక్త దాతకు ప్రశంసా పత్రం అందజేస్తున్న వైద్యాధికారి సుస్మిత

కాళేశ్వరం పీహెచ్సీలో రక్తదాన శిబిరం

మహదేవపూర్ (కాళేశ్వరం),జనవరి 16 : కాళేశ్వరం పీహెచ్సీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన లేతకరి రాజబాపు, నగునూరి రాజు, దుర్గారాజ్, సంతోష్, రెవెల్లి రాకేశ్, గోరె నరేశ్, గణేశ్తో పాటు 21 మంది యువకులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి సుస్మిత రక్త దాతలకు ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్లు అక్షయ్, హరిణి, ఎల్టీలు శ్రీకాంత్, సంధ్య, శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ అడప రాజారమణయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైన్ షాపులపై తహసీల్దార్కు ఫిర్యాదు

రేగొండ, జనవరి 16 : రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోగెల తిరుపతి తహసీల్దార్ స్వేతకు ఫిర్యాదు చేశారు. వైన్షాపుల యాజమానులు సిండికేట్గా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని వివరించారు. అలాగే గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, వాటిని ఆరికటి, అధిక ధరలను నియంత్రించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సతీశ్, నితిన్, బన్ని, రాకేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

ములుగు, భూపాలపల్లి కలెక్టర్లు దివాకర, రాహుల్ శర్మ

గణపురం : సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్శర్మ

గోవిందరావుపేట/ గణపురం, జనవరి 16 : ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ములుగు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్శర్మ అన్నారు. గోవిందరావుపేట మండలం పస్రా జీపీ పరిధి నేతాజీగూడెం, గణపురం మండలం చెల్పూర్ జీపీ పరిధి కుదూరుపల్లిలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వారు వేర్వేరుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ సర్వే ద్వారా పథకాల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నందున ప్రజలు సిబ్బందికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టుల కోసం తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గణపురం మండలంలో 691 మంది నూతన రేషన్ కార్డుల కోసం సమగ్ర కుటుంబ సర్వేలో నమోదయ్యారని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వారి వెంట గోవిందరావుపే ఎంపీడీవో జవహర్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, జేఏబీసీ అంజుమ్, గణపురం తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, ఏఈవో కల్యాణ్, ఆర్ఐ రహ్మద్ పాషా, పంచాయతీ కార్యదర్శి హేమంత్, సర్వేయర్ నిరంజన్ ఉన్నారు.

సర్వే పకడ్బందీగా చేయాలి

సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

కాటారం : సర్వేను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

కాటారం/ మహదేవపూర్, జనవరి 16 : సంక్షేమ పథకాల కోసం చేపడుతున్న క్షేత్రస్థాయి సర్వే, లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు. కాటారం మండలం కాటారం, రేగులగూడెం, మేడిపల్లి, మద్దులపల్లి, శంకరంపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లో సర్వేను ప్రారంభించారు. కాటారం జీపీ పరిధి సబ్స్టేషన్పల్లి, మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి, అంబట్పల్లి గ్రామాల్లో సర్వేను తనిఖీ చేశారు. రే వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్కార్డుల సర్వేలో తమ పేర్లు రాలేదని కొందరు అధికారుల దృష్టికి తీసుకురాగా అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే మంజూరవుతాయని తెలిపారు. అడిషనల్ పీడీ మంజుల, ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీరస్వామి, డీటీ రామ్మోహన్, ఏవో పూర్ణిమ, ఏపీవో వెంకన్న, ఆర్ఐ వెంకటయ్య, టీఏలు మనోజ్, శ్రీనివాస్, రవళి, రవి, కార్యదర్శులు షఫీర్ఖాన్, కృష్ణవేణి, శ్రీనివాస్, రాజశేఖర్, కుమారస్వామి, రాకేశ్, ఏఈవోలు ఆస్మా, సరిత, రాజన్న, దీపక్, దివ్యజ్యోతి, రెవెన్యూ సిబ్బంది రమాదేవి, శేఖర్, శ్రీనివాస్, సతీశ్, లక్ష్మణ్, మహదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, ఏవో సుప్రజ్యోతి, డీటీ కృష్ణ, జీపీ కార్యదర్శులు మహేశ్, దామోదర్రెడ్డి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

మహదేవపూర్ (కాళేశ్వరం)/ మహాముత్తారం, జనవరి 16 : మహదేవపూర్ మండలం అన్నారం, మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, ముత్తారం గ్రామాల్లో చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై జరుగుతున్న సర్వేను గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్కుమార్ పరిశీలించారు. అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. సర్వేను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. అనంతరం మహాముత్తారం తహసీల్లో అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మహదేవపూర్ : బాపురెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధు

కాటారం/ మహదేవపూర్/ మహాముత్తారం, జనవరి 16 : కాటారం, మహదేవపూర్, మహాముత్తారం మండలాల్లోని పలు గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గురువారం పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాటారం మండలం గుండ్రాత్పల్లిలో మాజీ సర్పంచ్ గజ్జెల రామయ్య, కొత్తపల్లిలో పెద్ది లక్ష్మి, మహదేవపూర్ మండలం మద్దులపల్లి మాజీ సర్పంచ్ అయిత బాపురెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మధు పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే మహాముత్తారం మండలంలో గుజ్జుల శ్రీనివాస్రెడ్డి, ఉకాటి జైపాల్ రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ కాటారం మండల ఇన్చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మాజీ ఎంపీటీసీ బాసాని రవి, జిల్లా నేత జక్కు రాకేశ్, నాయకులు ఊర వెంకటేశ్వర్రావు, మందల లక్ష్మారెడ్డి, బాసాని రవి, గాలి సడవలి, శ్రీలక్ష్మి, జాడి శ్రీశైలం, దుర్గారావు, రవి, జిల్లెల్ల శంకర్, మున్నా, దేవానాయక్, పాగె రజాకర్, శ్రీరాముల రజనీకాంత్ ఉన్నారు.

మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు

భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి మహ్మద్ సంధాని

భూపాలపల్లి రూరల్, జనవరి 16 : రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మానవ తప్పిదాలేనని జిల్లా రవాణా శాఖ అధికారి మహ్మద్ సంధాని అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా గురువారం సింగరేణి ఓసీ-2 గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడంతో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. అతి ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్, నెగ్లిజెన్సీ, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించ పోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్లేనని చెప్పారు. కార్యక్రమంలో ఓసీ-2 మేనేజర్ కృష్ణప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సుందర్ లాల్, శ్రీనివాస్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ రఫీ పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహించొద్దు

మొగుళ్లపల్లి, జనవరి 16 : విధుల్లో అలసత్వం వహించొద్దని చిట్యాల సీఐ మల్లేశ్ యాదవ్ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే జప్తు చేసిన వాహనాలను పరిశీలించారు. ప్రతి నిత్యం బ్లూ కోల్డ్ అప్రమత్తంగా ఉండాలని, డయల్ 100 విషయంలో అలసత్వం వహించొద్దన్నారు. ఆయన వెంట ఎస్సై అశోక్, సిబ్బంది ఉన్నారు.

స్థానిక సంస్థల బీఆర్ఎస్ మండల సమన్వయ కర్తగా చంద్రం

తాడ్వాయి, జనవరి 16 : స్థానిక సంస్థల ఎన్నికల బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడిగా మాజీ సర్పంచ్ జాజు చంద్రం ఎన్నికైనట్లు జడ్పీ మాజీ చైర్పర్సన్, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి గురువారం తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సీనియర్ నాయకుడు చంద్రంను ఎంపిక చేసినట్లు ఆమె చెప్పారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు సమన్వయ కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించేలా కమిటీలు పనిచేస్తాయన్నారు.

గట్టమ్మ జాతరకు నిధులు కేటాయించాలి

ఏటూరునాగారం, జనవరి 16 : గట్టమ్మ జాతరకు నిధులు కేటాయించాలని కోరుతూ ఐటీడీఏ పీవో చిత్రమిశ్రాకు ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, పూజారులు గురువారం వినతిపత్రం అందజేశారు. మేడారంలోని మినీ జాతరను పురస్కరించుకుని ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద జాతర నిర్వహించనున్నట్లు వారు పీవోకు వివరించారు. పూజారులు కొత్త సదయ్య, మొగిలి, కొత్త లక్ష్మయ్య ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

ఏటూరునాగారం, జనవరి 16 : ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో వాహన దారులు, ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలకేంద్రంలో స్నీఫర్ డాగ్తో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో గంజాయి, డ్రగ్స్, పేలుడు పదార్థాలను పసిగట్టే డాగ్తో తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని ఎస్సై తెలిపారు.

కాళేశ్వరంలో పుష్కరాల పనులు

మహదేవపూర్ (కాళేశ్వరం), జనవరి 16 : కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల పనులు కొనసాగుతున్నాయి. గురువారం ఆలయ రాజగోపురం ముందు 100 మీటర్ల మేర రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అధికారులు పాత రహదారిని డ్రిల్లింగ్ చేసి తొలగిస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ అభివృద్ధికి గతంలో రూ.25 కోట్లు మంజూరు చేయగా, రహదారి విస్తరణ కు రూ.50 లక్షల కేటాయించగా పనులు నిలిచిపోయిన విషయం తెలిసిందే. కాగా, మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వ తి పుష్కరాల నేపథ్యంలో తిరిగి పనులు చేపడుతున్నారు. మహా శివరాత్రి వరకు రహదారి విస్తరణ పనులు పూర్తి చేసి భక్తులు అందుబాటులోకి తీసుకువస్తామని పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపారు.

రాజగోపురం ఎదుట చేపడుతున్న రహదారి విస్తరణ పనులు

చిన్న కాళేశ్వరం అదనపు ఆయకట్టు కోసం సర్వే

కాటారం, జనవరి 16 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా స్టేజ్-2 పంప్ హౌస్ దగ్గర నుంచి చేపట్టిన ప్రధాన పైప్లైన్ మార్గంలోని చెరువులకు నీటిని తరలించి అదనపు ఆయకట్టుకు నీరందించేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మంత్రి శ్రీధర్బాబు ఆదేశాల మేరకు నీటిపారుదలశాఖ అధికారులు, ప్రాజెక్టు పనుల నిర్మాణ సంస్థ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. గారెపల్లి రిజర్వాయర్కు సమీపంలోని కోమటికుంట, దేవునిచెరువు, బొప్పారం ఊర చెరువులు, పోల్కమ్మకుంట, గుర్రాలకుంట, గూడెపుచెరువుతో పాటు ఒడిపిలవంచ ఊర చెరువును సందర్శించి నీటిని తరలించడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ప్రతాపగిరి, చిద్నెపల్లి జీపీల పరిధి చెరువులన్నీ గొలుసుకట్టులా ఉండటంతో నీటి తరలింపు సులభతరమవుతుందని మాజీ ఎంపీటీసీ రవీందర్రావు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ యాదగిరి, డీఈఈ ఉపేందర్, మేఘా ప్రాజెక్ట్ మేనేజర్ వైవీ రావు, ఇన్చార్జి పాషా, మాజీ ఎంపీటీసీ రవీందర్రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతాపగిరి చెరువు వద్ద మ్యాప్ను పరిశీలిస్తున్న అధికారులు

బహుమతులు తేవడం గర్వకారణం

భూపాలపల్లి రూరల్, జనవరి 16 : కోల్ ఇండియా స్థాయిలో బహుమతులు తీసుకురావడం చాలా గర్వకారణం అని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఈసీఐఎల్ కంపెనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కోల్ ఇండియా స్థాయి సాంస్కృతిక పోటీల్లో కేటీకే-1 ఇంక్లైన్ గనిలో జనరల్ మజ్దూర్ పనిచేస్తున్న ఆడిచెర్ల శ్రీనివాస్ కూచిపూడి నృత్యంలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. అలాగే భారతీయ జానపద గ్రూప్ డ్యాన్స్లో భూపాలపల్లి కళాకారులు అడిచర్ల శ్రీనివాస్, ఎం కేశవులు, సురేశ్, జీ రవి, బీ రాజ్ కుమార్, జే నరేశ్, ఆర్ విజయ్కుమార్ తృతీయ స్థానం సాధించి బ్రాంచ్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి గురువారం జీఎం రాజేశ్వర్రెడ్డి, ఎస్పోటు జీఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి అభినందనలు తెలిపారు.



స్కానింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్వో గోపాల్రావు

ప్రైవేట్ దవాఖానాల్లో తనిఖీ

గోవిందరావుపేట, జనవరి16 : పస్రాలోని పలు ప్రైవేట్ దవాఖానాలను డీఎంహెచ్వో గోపాల్రావు, ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్వో క్రాంతికుమార్, టీబీ నియంత్రణ అధికారి చంద్రకాంత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పస్రాలోని జయ, శ్రీచక్ర దవాఖానల్లోని ల్యాబ్లతో పాటు స్కానింగ్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ దవాఖానల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయొద్దన్నారు. అలాచేస్తే చట్ట ప్రకారం వైద్యులతో పాటు దవాఖాన యాజమాన్యాలపై కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. పస్రాలోని జయ, శ్రీచక్ర దవాఖానాలు నిబంధలను అతిక్రమించినట్లు తనిఖీలో వెల్లడి కాగా రెండు దవాఖానాలకు షోకాజు నోటీసులు జారీ చేశామన్నారు. ఆయన వెంట డెమో సంపత్, డీఈవో కిరణ్ ఉన్నారు.

సన్నాహక సభను విజయవంతం చేయాలి

ములుగురూరల్, జనవరి 16 : ఈ నెల 18న జరిగే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల భారీ సన్నాహక సమావేశానికి మాదిగలు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, ఛత్తీస్గఢ్ ఇన్చార్జి ఇరుగు పైడి, రాష్ట్ర కళా నాయకుడు గొల్కొండ బుచ్చన్న పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కాసిందేవిపేటలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. 30 ఏండ్ల వర్గీకరణ పోరాటం చివరి ఘట్టానికి చేరుకుందన్నారు. మాదిగ, మాదిగేతర కులాల హక్కులు, మన వాటా కోసం జరిగే ఆత్మగౌరవ పోరాటానికి రాజకీయాలకు అతీతంగా హాజరు కావాలని సూచించారు. సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, కళాకారులు రేలా కుమార్, రాగుల శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని గడిగడ్డ కాలనీలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠీ రవీందర్ సన్నాహక సమావేశంపై అవగాహన కల్పించారు.

నకిలీ మీ సేవ వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

ములుగురూరల్, జనవరి 16 : ప్రభుత్వం కొత్త మీ సేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీ సేవ వెబ్సైట్ లింకు ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ప్రజలకు ఒక ప్రకటనలో సూచించారు. సెంటర్ నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకోవాలని మోసగాళ్లు సందేశాలు పంపుతున్నారని, నకిలీ పోర్టల్ను రూపొందించారన్నారు. ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతుందని, నకిలీ వెబ్సైట్ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఎలాంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దని, డబ్బులు చెల్లించవద్దని సూచించారు.

కృత్రిమ అవయవాల కోసం దరఖాస్తులు

ములుగురూరల్, జనవరి16 : ఏదైనా ప్రమాదం, ఇతర కారణాలతో కాలు కోల్పోయి నడవానికి ఇబ్బందుతు పడుతున్న వారు ఉచితంగా కృత్రిమ కాలు, పాదం అమర్చుకునేందుకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్కు దరఖాస్తు చేసుకోవాలని ట్రస్ట్ వ్యవస్థాకుడు పింగిలి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కృత్రిమ కాలు, పాదం కావాల్సిన వారు పేరు, ఫోన్ నంబర్, ఆధార్ కార్డు, నిలబడి కాలు కనిపించే ఫోటో, ఇంటి ఫోటోను 9440973217 నంబర్కు పంపించాలని ఆయన సూచించారు.

వాహనాల తనిఖీ

టేకుమట్ల, జనవరి 16 : మండలంలోని టేకుమట్ల-గర్మిళ్లపల్లి ప్రధాన రహదారిలో ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపొద్దని వాహనాదారులు సూచించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విదించారు.

పలిమెల ఎస్సైగా రమేశ్

పలిమెల, జనవరి 15 : మండల నూతన ఎస్సైగా జంగిలి రమేశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తమాషారెడ్డి బదిలీపై కాళేశ్వరం వెళ్లగా ఆయన స్థానంలో భూపాలపల్లి సీఏఆర్ఎస్సీలో విధులు నిర్వర్తిస్తున్న రమేశ్ను నియమించారు. శాంతి భద్రతల విషయంలో సహకరించాలని ఎస్సై ప్రజలను కోరారు.

మనస్తాపంతో ఒకరు ఆత్మహత్య

రాజమల్లు (ఫైల్)

చిట్యాల, జనవరి 16 : భూతగాదాలతో మనస్తాపం చెంది ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతిన గర్లో జరిగింది. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తుమ్మల శ్రీను అదే గ్రామానికి చెందిన సంపంగి కొమురయ్యకు తన ఇంటి స్థలాన్ని అమ్మాడు. దీంతో అదే గ్రామానికి చెందిన ఓర్సు రాజమల్లు (62) సదరు భూమిని తాను చదును చేయించానని, ఆ స్థలం నాకే చెందుతుందని అనడంతో తుమ్మల శ్రీను, సంపంగి కొ